

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సీఎం కేసీఆర్

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడి వివాహానికి సీఎం కేసీఆర్ హాజరు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్ వివాహం రోష్నితో బుధవారం రాత్రి ఎయిర్‌పోర్ట రోడ్‌లోని జీఎంఆర్ ఎరీనాలో జరిగింది. ఈ వేడుకకు సీఎం కేసీఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, విప్ బాల్కసుమన్, స్థానిక జడ్చర్ల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



వధూవరులతో జడ్చర్ల నాయకులు


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


## మన్యంకొండలో కొనసాగుతున్న భక్తుల దర్శనాలు..

**స్వామివారికి దాసంగాలు సమర్పించిన భక్తులు**

**దేవరకద్ర, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం భక్తుల దర్శనాలు కొనసాగాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్యంకొండకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు స్వామి దర్శనానికి వస్తునే ఉన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామివారికి ప్రీతి పాత్రమైన దాసంగాలను సమర్పించి స్వామివారిని దర్శించుకొన్నారు. మరికొంతమంది తలనీలాలు సమర్పించారు. మన్యంకొండ స్వామివారి బ్రహ్మోత్సవాలు గతనెల 31న అంగరంగా వైభవంగా ప్రారంభమైన విషయం విధితమే. దీంతో బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే స్వామివారి వివిధ సేవలు ముగిసాయి. అయితే జాతర మాత్రం ఇంకా నెల రోజులపాటు కొనసాగుతుంది.



మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఈ నెల రోజులు శని, సోమవారాలలో భక్తులు మన్యం కొండ అధికసంఖ్యలో తకలివస్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకా లు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలి..

**-బదిలీలు పదోన్నతుల రాష్ట్ర పరిశీలకురాలు ఏ.ఉషారాణి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** జిల్లాలో ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా బదిలీలు, పదోన్నతులు అత్యంత పారదర్శకంగా చేపడుతామని నాగర్‌కర్నూల్ జిల్లా బదిలీలు, పదోన్నతుల రాష్ట్ర పరిశీలకురాలు ఏ.ఉషారాణి అన్నారు. గురువారం డీఈఓ గోవిందరాజులుతో కలిసి నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులను అత్యంత పారదర్శకంగా నిర్వహించేలా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. జిల్లాలో ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా బదిలీలు, పదోన్నతులు చేపడుతామని ఉపాధ్యాయ సంఘాలకు ఆమె భరోసానిచ్చారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా చేపడుతామని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాసులు, నిరంజన్, సుబ్బయ్య, శ్రీధర్, సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్, మురళి, శేఖర్, రాజేష్, వెంకటయ్య, సీతారాంనాయక్, రవీంద్రబాబు, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏ.ఉషారాణి

## ప్రజలకు పోలీసులు ఉత్తమ సేవలందించాలి

**కోదండపురం, మానవపాడు పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశించారు. వారం రోజుల క్రితం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గురువారం సాయంత్రం మండల పరిధిలోని తొలిసారిగా జిల్లాలోని కోదండపురం, మానోపాడు పోలీస్ స్టేషన్‌లను, అలంపూర్ సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ సృజన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా స్టేషన్‌లలో రికార్డులను, పరిసరాలను, పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కోదండాపూర్ పోలీస్ స్టేషన్, స్టేషన్‌లోని సిఐ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం మనోపాడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సందర్శించి స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్‌లో గల పరిసరాలను పరిశీలించారు. అంతేకాక ఆయా పోలీస్ స్టేషన్‌లలో పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను కోదండపూర్, మానోపాడ్ ఎస్సైలు ఎస్పీకి వివరించారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ పనితీరును పరిశీలించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి. జాతీయ రహదారిపై ప్రమాదాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల ఫైల్స్ పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిసునతన్న జిడి, ఎఫ్ఐఆర్, విలేజ్ రోస్టర్, రిసెప్షన్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఆయా పోలీస్ స్టేషన్‌లలో సిసి కెమెరాల మానిటరింగ్‌లను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ సృజన మాట్లాడుతూ ప్రతిరోజు పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు బాధ్యతతో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఆన్‌లైన్ వినియోగించే విధానంపై అందరికి అవగాహన ఉండాలని టిఎస్ సిటిపిస్ ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నా రు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. సాంకేతిక - మిగతా3లో..



మండల పరిధిలోని కోదండపురం పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీకి మొక్కను అందించి స్వాగతం పలుకుతున్న సిఐ, ఎస్సై



కోదండపురం పోలీస్ స్టేషన్‌లో సిఐ, ఎస్సైతో మాట్లాడుతున్న జిల్లా నూతన ఎస్పీ సృజన

## పునరావాస కేంద్రాలలో పెండింగ్‌లో ఉన్న..

# అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలి..

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** పునరావాస కేంద్రాలలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, నీటిపారుదల ఇంజనీర్లు, తహసిల్దార్లకు అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని పునరావాస కేంద్రాలు ర్యాలంపాడు, నాగర్‌దొడ్డి, ఆలూరు, చిన్నోని సెంటర్లలో పనుల వేగం పెంచాలని అన్నారు. స్క్రూటినీ ఏ విధంగా చేస్తున్నారు. ఆర్ఆర్ సెంటర్లలో లే అవుట్ ప్రకారం 820ప్లాట్లు వచ్చేలా చూడాలని ర్యాలంపాడు ఎలక్ట్రిసిటీకి సంబందించిన పనుల మొదలు పెట్టాలని, రివైజేడ్ ఎస్టిమేట్ ఇవ్వాలని అన్నారు. డ్రైనేజీలు, నీటి సరఫరా రోడ్లకు సంబందించిన పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ర్యాలంపాడు గ్రామస్తులతో మాట్లాడి ఫార్మ్ సీ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి అప్రూవల్ అయిన లిస్టు పంపించాలని అన్నారు. అధికారులు, గ్రామ సర్పంచులను, గ్రామ పెద్దలను తెలుసుకోని వెళ్లాలని గ్రామస్తులతో మాట్లాడి దేవాలయానికి సంబందించి పనులు మొదలుపెట్టాలని అన్నారు. నాగర్‌దొడ్డి ఇరిగేషన్ పనులను ఆలస్యం చేయకుండా సంబందిత ఇంజనీర్లు పనులు చేయించాలని అన్నారు. పెండింగ్ పనులను ప్రదాన్యతగా భావించి పూర్తిచేయాలని ప్రతి వారం పూర్తి చేసిన పనులకు సంబందించిన నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నీటిపారుదులశాఖ ఎస్ఈ శ్రీనివాసరావు, రహీముద్దీన్, మిషన్ భగీరథ డీఈ శ్రీధర్ రెడ్డి, విద్యుత్ అధికారులు సంబందిత మండలాల తహసిల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు జిల్లాకు ఉన్న లక్ష్యాన్ని పూర్తి చేయాలి...**

జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తీర్ణ పథకం కింద లక్ష్యంగా నిర్ణయించిన ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసేందుకు జిల్లాకు ఉన్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ విస్తీర్ణ పథకం కింద 4690 ఎకరాలు లక్ష్యంగా ఉందని 2367 ఎకరాలలో ఆయిల్ పామ్ పంటలను సాగు చేసారని ఇంకా మిగిలిపోయిన ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు వచ్చేలా వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి 5ఎకరాల వరకు లక్ష్యంగా ఉండగా జనవరి, ఫిబ్రవరి రెండు నెలలకు వారి కున్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అగాహన కల్పించి రైతులు ముందుకు వచ్చేలా చేయాలని ఆదేశించారు. మొక్కలకు డ్రిప్ సౌకర్యం కోసం ఎకరాకు 4200 సబ్సిడీ రైతు ఖాతాలో జమ అవు తుందని తెలిపారు. మండలాల వారిగా సమీక్షించారు. డ్రిప్ కోసం ప్లాంటేషన్ డీడీ లు కట్టించాలని, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు సమన్వయంతో ఇంకా మిగిలిపోయిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమా వేశంలో ఉద్యానశాఖ అధికారి అక్బర్, వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు గద్వాల్, అలంపూర్ సంగిత లక్ష్మీ, సక్రియ నాయక్, వెంకట్ లక్ష్మీ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడ్డిన జాతీయ రహదారి...

**లారీ బైక్ ఢీ... ఇద్దరు యువకుల మృతి...**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కల్వకుర్తి ప్రాంతం గుండా వెళ్తున్న జాతీయ రహదారులు నిత్యం నెత్తురోడ్డుతున్నాయి. గత వారం రోజులుగా కల్వకుర్తి ప్రాంతం సమీపంలో నిత్యం ఏదో ఒక జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకొని మృత్యువాత పడుతున్నారు. గురువారం చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ సమీపంలో జడ్చర్ల-కోదాడ జాతీయ ప్రధాన రహదారిపై లారీ-బైక్ ఢీకొని ఇద్దరు యువకులు అకడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రాజు (25), అల్లాజీ (30) ఇద్దరు యువకులు ఉదయమే తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇండ్లకు చేరుకుంటున్న తరుణంలో జడ్చర్ల-కోదాడ జాతీయ ప్రధాన రహదారి దాటుతుండగా కోదాడ నుంచి వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టడంతో రాజు, అల్లాజీలు మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. వ్యవసాయ పనులకు వెళ్లిన తమ పిల్లలు పనులు ముగించుకొని ఇండ్లకు వస్తారనుకుంటే.. విగత జీవులై వచ్చారని మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. అల్లాజీకి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి ఎస్ఐ కళ్యాణ్‌రావు చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజు, అల్లాజీ



మృతుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

**మృతుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పీవైస్ చైర్మన్**

చారకొండ మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రాజు, అల్లాజీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారనే విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్‌చైర్మన్ కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోస్టుమార్టం గదిలో ఉన్న మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని, ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయండి

**సర్పంచులతో ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఎస్పీ నరసింహ సూచించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో సర్పంచుల సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో 20మంది సర్పంచులతో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన ద ృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసుల ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఎలాంటి నేరాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా క ృషి చేయాలన్నారు.



ఎస్పీ నరసింహతో జిల్లా అధ్యక్షుడు ప్రణీల్‌చందర్, సర్పంచులు

## ఎల్ఓసీ చెక్కు అందజేత...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఒక వరంలా మారిందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన శ్రీనివా సులు గత కొన్ని రోజులు గా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆర్థిక పరిస్థితులతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని ఆశ్రయించగా... వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం రూ.1లక్ష ఎల్ఓసీ చెక్కును గురువారం బాధిత కుటుంబ సభ్యులకు గురువారం తన నివాసంలో అందించారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఉజ్వల భవిష్యత్తుకు.. పాలిటెక్నిక్..!



**స్వయం ఉపాధి వైపు అడుగులు.. నైపుణ్యం ఉంటేనే మెండుగా ఉద్యోగాలు.. మాజీ ప్రిన్సిపల్ గంధం రంగస్వామి..**





దుప్పల్లి గ్రామంలో విద్యార్థులకు పాలిటెక్నిక్ పై అవగాహన కల్పిస్తున్న మాజీ ప్రిన్సిపల్ గంధం రంగస్వామి (ఫైల్)

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాలిటెక్నిక్ బాటలు వేస్తోంది..నైపుణ్యం ఉంటే చాలు స్వయం ఉపాధితో పాటు ఉద్యోగాలు పొందేందుకు సరైన అవకాశాలను కల్పిస్తోంది పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ గంధం రంగస్వామి, కెమిస్ట్రీ లెక్చరర్ కేతావత్ దశరథ్ నాయక్ ల ఆధ్వర్యంలో మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మదనాపురంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాలిసెట్ అప్లికేషన్ ప్రాసెస్ గురించి భవిష్యత్తులో పాలిటెక్నిక్ విద్య ద్వారా లభించే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు.

**పాలిసెట్ -2023 ప్రకటన విడుదల..**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాశాలలో ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలకు 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష పాలిసెట్ -2023 ప్రకటనను ఎస్‌బీఈటీ చైర్మెన్ నవీన్ మిట్టల్ విడుదల చేశారు. 10వ తరగతి రెగ్యులర్, కంపార్ట్మెంటల్‌గా ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఏప్రిల్ 2023లో జరగబోయే ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరవబోతున్న అభ్యర్థులకు అవకాశం ఉంటుంది. పాలిసెట్ -2023 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌చివరి తేదీ 24/04/2023, పాలిసెట్ ప్రవేశ పరీక్ష తేదీ 17/05/2023.

**పాఠ్య ప్రణాళిక...**

గణితం, భౌతికశాస్త్రం, రసాయన, జీవశాస్త్రాలలో ఎస్ఎస్‌సీ స్థాయిలో మల్టీపుల్ ఆప్షన్ ప్రశ్నలతో ప్రవేశ పరీక్ష ఉంటుంది. గణితంలో 60మార్కులకు 60ప్రశ్నలు, భౌతికశాస్త్రంలో 30మార్కులకు 30ప్రశ్నలు, రసాయన శాస్త్రంలో 30మార్కులకు 30ప్రశ్నలు, జీవశాస్త్రంలోను 30మార్కులకు 30 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం ప్రశ్నలు 150 మొత్తం మార్కులు 150.

**ఒక ప్రవేశ పరీక్ష-రెండు ర్యాంకులు...**

పాలిసెట్-2023 ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు ఒకటి ఎంపీపీ ర్యాంక్, మరొకటి ఎంబీఐపీసీ ర్యాంకులు ఇవ్వబడతాయి. వ్యవసాయ వెటర్నరీ, హార్టికల్చర్, అనిమల్ హస్బెండ్రి, ఫిషరిష్ డిప్లమా కోర్సులలో ప్రవేశాలు కూడా పాలిసెట్-2023 ర్యాంక్ ఆధారంగానే జరుగాతాయి. ఈ కోర్సులు చేయదలుచుకున్న విద్యార్థులు తప్పనిసరిగా జీవశాస్త్రంకు సంబందించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

**ఉద్యోగావకాశాలు, ఉన్నత విద్య, స్వయం ఉపాధికి పాలిటెక్నిక్..**

**మాజీ ప్రిన్సిపల్ గంధం రంగస్వామి...**

త్వరితగతిన ఉపాధికి అతి తక్కువ ఖర్చుతో తెలంగాణలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాలలలో నేరుగా రెండవ సంవత్సరంలో ప్రవేశాలకు స్వయం ఉపాధి చేపట్టడానికి పాలిటెక్నిక్ విద్య ఉత్తమమార్గం. ఇంటర్ మీడియట్ ద్వారా ఇంజరీంగ్ చేసి విద్యార్థులకంటే పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులలో పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులలో ప్రాక్టికల్స్ పరిజ్ఞానం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు ఎక్కువగా ఉండడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటున్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెబ్బేరు మాజీ ప్రిన్సిపల్ గంధం రంగస్వామి తెలిపారు.

## అన్ని యాజమాన్య పాఠశాలలో బదిలీలు వెంటనే చేపట్టాలి..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాల యజమాన్యాలలో వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం అనంతరం విలేకరులతొ మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రాధాన్యతలు బదిలీలను స్వాగతిస్తున్నామని అయితే ఈ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 20వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ కుబేరులో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని, బైపోస్టుల్లో అక్రమంగా వస్తున్నారు. ప్రమోషన్ల పోస్టులు మిగులకుండా ఖాళీలను భర్తీ చేస్తున్నారు. ఇది సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, జిల్లా కోశాధికారి హమీద్, కార్యదర్శులు తిమ్మప్ప, చిరంజీవి, భగవంతు, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లిన కేవీపీఎస్ నాయకులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం నుంచి కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు నిర్వహిస్తు న్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కేవీ పీఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్తున్న వాహనాన్ని సం ఘం సీనియర్ నాయకులు కేతపల్లి సత్య నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమానికి తరలివెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తానన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఖాళీ స్థలం ఉన్న వారికి అందిస్తానని సూచించిన రూ.5లక్షలను వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, సీఐటీయూ సాయి, కార్యదర్శి రామయ్య, నాయకులు సత్యనారాయణ, కృష్ణ, రామాంజనేయులు, మహేష్, హరికృష్ణ, శేఖర్, వెంకట్రాములు, శివకృష్ణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా బీరప్ప పండుగలు అబ్బురపరిచిన బోనాలు

**తెల్కపల్లి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మేకల వంశీకుల దైవం బీరప్ప పండుగ అంగరంగ వైభవంగా కురుమల ఆధ్వ ర్యంలో వారం రోజుల పర్వదినాల్లో భాగం గా గురువారం బీరప్పకు మహిళలకు పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు. మండల పురవీదుల గుండా బాజా భజంత్రీలతో ర్యాలీ నిర్వహించి కుల, ఆచారాల ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కురువ కుటుంబాలు, వారి బంధువులు బండారు వేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కార్యక్రమంలో కురుమ మేకల కుటుంబాలు, బంధువులు కుటుంబాలు, బంధువులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:**కల్వ కుర్తి పట్టణంలోని 9వ వార్డు బాల్‌రాం నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలన్నారు. దగ్గర చూపు, దూరపు చూపు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను మరియు కంటి



అద్దాలను అందిస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అంధత్వం నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశిత్‌కుమార్, నాయకులు మధు, శివ, గణేష్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిది..

**జడ్పీ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్**

**కొత్తకోట,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు వరం లాటిందని జడ్పీ వైస్‌చైర్మెన్ అన్నా రు. గురువారం మండల పరిధిలోని నాట వెల్లి పెద్దతాండలో కంటి వెలుగు కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని నిరుపేదలు ఆర్థిక



స్థోమత లేక కంటి చూ పు కోల్పోతున్నారని వారిని దృష్టిలొ ఉంచు కొని కేసీఆర్ మొదటి విడతలో విశేష స్పందన రావడంతో రెండో విడత కొనసాగించారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మందులు లేక కంటి అద్దాలను అందిస్తామన్నారు.

## ఆనందమానందమాయే...

**నేటి నుండి దేవరకద్రలో ఆగనున్న ఇంటర్‌సిటి, తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లు**

**ఎమ్మెల్యే ఆల కృషితోనే సాధ్యం**

**ముందుగా హైదరాబాద్ వైపే వెళ్లనున్న ఎక్స్‌ప్రెస్ రైళ్లు**

**ఆనందం వ్యక్తపరుస్తున్న మండల ప్రజలు**

**దేవరకద్ర,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** దేవరకద్ర రైల్వే స్టేషన్‌లో శుక్రవారం నుండి రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపనున్నారు. ఎన్నో ఏళ్లుగా దేవరకనరద స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని మండల ప్రజలతో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రయాణీకులు ముక్తకంఠంతో కోరుతున్నారు. వాటికోసం ఎదురుచూస్తున్నారు. ఆ కోరిక నెరవేరే సమయం ఆసన్నమైంది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక



కృషితోనే ఇది సాధ్యమైంది. దేవరకద్ర రైల్వే స్టేషన్‌లో ఇక ప్రతిరోజు కేవలం హైదరాబాద్ వైపు వెళ్లడానికి మాత్రమే రెండు ఎక్స్‌ప్రెస్ రైలు ఆపుతున్నారు. ఆ రైళ్ల కలెక్షన్లు బట్టి ఎక్స్‌ప్రెస్ రైళ్లను కర్నూలు వైపు నడపనున్నారు. హైదరాబాద్ వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్లే సమయం ఈ విధంగా ఉంది. హైదరాబాద్ వైపు వెళ్లే ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు ఉదయం 7.30 గం.లకు దేవరకద్రకు వస్తుంది. అలాగే హైదరాబాద్ వైపు వెళ్లే తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజు సాయంత్రం నాలుగున్నరకు దేవరకద్రకు వస్తుందని రైల్వే స్టేషన్ మాస్టర్ నవీన్ తెలిపారు. దేవరకద్రలో ఎక్స్‌ప్రెస్ రైలు ఆపడానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రయాణీకులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే ఆలకు ఎప్పుడు రుణపడి ఉంటామని బిఆర్‌ఎస్ నాయకులు తెలిపారు.

# కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలి...

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** కక్షిదారులు తమ కేసుల పరిష్కారం కోసం రాజీమార్గం ఎంచు కొని సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి.రాజేష్‌బాబు పేర్కొన్నారు. జిల్లా న్యాయాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ఆధ్వర్యంలో మూడు బెంచీలు అయినా కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట కోర్టులలో ఈ నెల 11న నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.రాజేష్‌బాబు మాట్లాడతూ జిల్లా పరిధిలోని కోర్టులను నేటికి పరిష్కరిం చబడకుండా 7390 కేసులు ఉన్నాయని, చాలా కాలంగా అపరష్కృతంగా మిగిలిపోయిన కేసులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత న్యా యస్థానం ఆదేశానుసారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ నెల 11 న జిల్లా పరిధిలోని కోర్టు ప్రాంగణంలో నిర్వహించబోయే లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజకీయ అమోదయోగ్యమైన సివిల్, క్రమినల్, మోటార్, ప్రమాద కుటుంబ వివాద తదితర కేసులను పరిష్కరిం చేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. అత్యంత విలువైన కోర్టు సమయం కక్షిదారుల సమయం వృదా కాకుండా కోర్టుల చుట్టు తిరగకుండా ఇరుపక్షాల వారు రాజీ కుదుర్చుకొని ఒక ఒప్పందానికి వచ్చి కేసులను పరిష్కరించుకునేలా ముందుకు రావాలని, కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ నెల 11న నిర్వహించబోయే లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు పోలీస్ శాఖ అధికారులు సహాయ సహకారాలు ఉండాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

## వసతి గృహాల వార్డెన్‌లతో సమావేశం...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:**జిల్లాలోని 20 బీసీ మరియు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల వార్డెన్‌లతో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల విద్యార్థులకు మోటివేషన్ క్లాసుల నిర్వహణ, స్పోర్ట్స్ మీట్ వసతి గృహాల నిర్వహణ, తదితర అంశాలపై చర్చించారు. ఏప్రిల్ మాసంలో జరగనున్న 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం చేయాలన్నారు. వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచేందుకు మోటివేషన్ క్లాసులు ఈ నెల 15న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.100 శాతం ఫలితాలు వచ్చేలా సంబంధిత వసతిగృహాల వార్డెన్‌లు కృషి చేయాలన్నారు. విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకుండా ప్రతి రోజు పాఠశాలకు వెళ్లిన వార్డెన్లు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు రానందున 10వ తరగతిలో ఫెయిల్ అవుతున్నారని వార్డెన్లకు తెలిపారు. వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఫోటోలు ఆప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. వసతి గృహాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. కార్యక్రమంలో గిరిజన, బీసీ సహాయ సంక్షేమ శాఖ అధికారులు శ్రీధర్, కమలాకర్‌రెడ్డి, ఏవో పద్మ, వార్డెన్లు శ్రీరాములు, తరంగిణి రాములు, శంకర్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ ప్రకాష్

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి..

**ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి..**

**పాన్‌గల్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదల సౌకర్యార్థం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని అందులో భాగంగానే కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ పేదల పక్షపాత వైఖరితో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గురువారం మండల పరిధిలోని కేతెపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శ్యామల హనుమంత్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం ఆధునాతన పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించి వైద్యుల నిర్ధారణ మేరకు సత్వర చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. గ్రామాలలో 18సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి ఎస్ఐ నాగన్న, పంచాయితీ కార్యదర్శి హరిత, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటయ్యా నాయుడు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీను నాయుడు, హనుమంత్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎస్ఐ

## రైతుల విద్యుత్ ధర్నాకు మద్దతిచ్చిన భాజపా..

**గద్వాల టౌన్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** గద్వాల రోడ్డు మార్గంలో ఉన్న సబ్ స్టేషన్‌లో రైతులు గురువారం ధర్నా చేశారు. వీరికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ సాక్షాత్తు అసెంబ్లీలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తానని పేర్కొని మూడు గంటలు కూడా అందించలేని స్థితిలో ఉన్నారన్నారు. రైతులు తమ పంటలు ఎండిపోతున్నందుకు బాధతో రగిలిపోతున్నారన్నారు. దీనికి ముఖ్య కారకులైన కెసిఆర్ తక్షణమే రైతులకు 24 గంటల విద్యుత్ అందించకపోతే ఈ ప్రభుత్వాన్ని దింపడానికి ఎలాంటి కార్యక్రమమైనా చేపడతామని కెసిఆర్‌ను హెచ్చరించారు. అనంతరం డిఈ, ఏడి రేపటిలోగా సమస్యను పరష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. రైతు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించకపోతే వందలాది మంది రైతులతో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అలంపూర్ విధానసభ కన్వీనర్ మెడికల్ తిరుమల్‌రెడ్డి, అయిజ పట్టణ అధ్యక్షులు చిలుకూరు నరసింహయ్యశెట్టి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బింగిదొడ్డి గోపాలకృష్ణ, జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్‌యాదవ్, వివిధ బూత్ అధ్యక్షులు గడిగె రఘు, రాజశేఖర్, వడ్డె లక్ష్మన్న, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న రైతులు

## నంబర్ ప్లేట్‌లేని వాహనదారులపై కేసులు;ట్రాఫిక్ ఎస్సై

**గద్వాల టౌన్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** పట్టణంలో నంబర్ ప్లేటు లేని వాహనదారులు తిరిగితే కేసులు నమోదు చేస్తామని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ విజయభాస్కర్ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ పరిధిలోని నంబర్ ప్లేట్‌లేని వాహనాలను అదుపులోకి తీసుకుని జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులు నంబర్ ప్లేట్లు వేసుకున్న తర్వాత వాహనాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ విజయభాస్కర్ మాట్లాడుతూ వాహనదారులు చలాన్లు తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రవాణా శాఖ నిబంధనలు పాటించకపోతే జరిమానాలు తప్పవన్నారు. వాహనదారులు ఖచ్చితంగా వాహనం ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష పడుతుందన్నారు. వాహనదారులు పత్రాలు లేకుండా వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు. వాహనదారులు పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకోవాలన్నారు. నిబంధనలు పాటించకుండా రోడ్డుపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది శివకుమార్, కృష్ణ నాయుడు పాల్గొన్నారు.



నంబర్ ప్లేటులేని వాహనాలను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

**మండల నోడల్ అధికారి శేఖర్**

**లింగాల,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని మండల నోడల్ అధికారి శేఖర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పిఎస్ కెసి తండా, యుపిఎస్ శాయిన్‌పేట పాఠశాలలను సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ రికార్డులు, తరగతిలో గదిలో విద్యాబోధన తీరును పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు అక్షరాలపై పూర్తిగా అవగాహన వచ్చేలా చూడాలని తరగతిలో పాఠాలు అర్థమయ్యేలా బోధించాలన్నారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచేలా విద్యా బోధనలు ఉండాలని సూచించారు. విద్యార్థులు కనీసం సరళపదాలు ఇంగ్లీషులో చదవడం, రాయడంపై ఆసక్తిని కలిగించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, చందునాయక్, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్పీ హరిలాల్ పాల్గొన్నారు.



తరగతి గదిలో విద్యాబోధనను పరిశీలిస్తున్న మండల నోడల్ అధికారి శేఖర్

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు:ఎస్పీ నరసింహ

**కోయిలకొండ, మహ్మదాబాద్,హన్వాడ పోలీస్ స్టేషన్ల సందర్శన**







**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ప్రజలు, దరఖాస్తుదారుల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఎస్పీ నరసింహ అధికారులు, పోలీస్ సిబ్బందికి సూచించారు. కోయిలకొండ, మహ్మదాబాద్,హన్వాడ పోలీస్ స్టేషన్లను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ దరఖాస్తుదారుడికి జరిగిన అన్యాయానికి సరైన న్యాయం జరుగుతుందని భావించి పోలీస్ స్టేషన్‌కు వస్తారని , వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండాలని విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది మొత్తం టీం వర్క్ చేసి పోలీస్ స్టేషన్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ మహేశ్, రూరల్ సీఐ రాజేశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు పోలీసులు ఉత్తమ సేవలందించాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకునే విధంగా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అలంపూర్ సిఐ సూర్యనాయక్, శాంతినగర్ సిఐ శివశంకర్, కోదండపురం, మానోపాడ్ ఎస్సైలు వెంకటస్వామి, సంతోష్, సిసి లోహిత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాత్ర ఫర్ చేంజ్‌లో జీఎంఆర్..



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను, ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్ర ఫర్ చేంజ్ పాదయాత్రలో మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అ సందర్భంగా మరిపెడ రోడ్‌షోలో నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, మక్తల్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన బిఆర్‌ఎస్ యువజన నాయకులు ఆర్. కిశోర్



**అలంపూర్,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** జోగులాంబ టెంపుల్ మాజీ ఛైర్మన్ రవిప్రకాష్‌గౌడ్ అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో వడ్డేపల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ నూతన గృహప్రవేశంకు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై పూజలో పాల్గొని నూతన గృహం నిర్మించుకున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్రాములు, రవి, తిమ్మారెడ్డి, హుసేన్, పురుషోత్తం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న ఎస్సై వి. వెంకటేష్

**కెటిదొడ్డి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐదుగురు వ్యక్తులు ముగ్గురు పాగుంట గ్రామానికి చెందిన ఇద్దరు కొండాపురం గ్రామస్తులతో కలిసి పేకాట జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు కెటిదొడ్డి ఎస్సై, సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేయగా రూ. 1780, ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి. వెంకటేష్ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి

**కెటిదొడ్డి,ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కెటిదొడ్డి మండల పరిధిలో మైలగడ్డ గ్రామానికి చెందిన లబ్ధిదారులు జంగిలమ్మ భర్త బుచ్చన్న చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా సీఎం సహాయనిధి రూ. 12 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు నవీన్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సంఘం ఆవిర్భావ దినోత్సవం



**పరిగి ఫిబ్రవరి9,ప్రభాతవార్త :**
పరిగి నియోజవర్గం కుల్కచర్ల మండలంలో పిఆర్‌టియు 52వ సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సంఘం నాయకులు మాట్లాడుతూ....1971లో సామల యాదగిరి ఈ సంఘాన్ని స్థాపించడం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ సమస్యలను సాధించడంలో పిఆర్టియు పాత్ర చాలా గొప్పది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, మండల విద్యాధికారి అబీబ్ అహ్మద్, రాష్ట్ర పెంటయ్య, సతీష్, నర్సింలు, తావూరియా, వెంకటయ్య, జిల్లా నాయకులు మహేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, నరసింహారెడ్డి, సుధీర్, శివప్రసాద్, మండల నాయకులు శ్రీనివాస్, శేఖర్, సంతోష్, బస్వరాజ్, బాల్యా, దేవుల, దస్తయ్య, రమేష్, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వరరావు, శంకర్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**చౌడపూర్ ఫిబ్రవరి9,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకం, గురువారం మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరం ఈ నెల 24వ తేది వరకు మరికల్ గ్రామంలో నిర్వహిస్తారని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాండురంగయ్య, వైద్యాధికారి విజయలక్ష్మీ, ఎంపిటిసి సత్య, మెడికల్ ఆఫీసర్ శ్రీజ, సూపర్‌వైజర్ కలమ్మ, శరభలింగం, దమయంతి పంచాయతీ సెక్రెటరీ పరమేశ్వరి, ఏఎన్ఎం ఇందిర, శకుంతల, ఆశా కార్యకర్తలు ప్రమీల అంజమ్మ, రాజేశ్వరి, నిర్మల, భాగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందిరా, బాలమణి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా

**: సర్పంచ్ వెంకటేశ్ గౌడ్**




కొర్రెముల గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
గ్రామంలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో గురువారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభకు విచ్చేసిన గ్రామస్తులు ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను గ్రామ సభ దృష్టికి తెచ్చారు. గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో గ్రామ సభలో లేవనెత్తిన సమస్యలను పరిష్కరించినట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత, వార్డు సభ్యురాలు వి. అరుంధతి, స్థానిక నాయకులు వంగాల సురేందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్**



పోలీస్టేషన్‌లో సీపీఎం నాయకులు శ్రీనివాస్

**తాండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
పోలీసుల ముందస్తు అక్రమ ఆరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల పోరాట వేదిక ఆద్వర్యంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర చేపట్టిన ధర్నాకు వెళ్తున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌ను తాండూరు పోలీసులు ముందస్తుగా ఆరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పోలీసుల ముందస్తు అక్రమ ఆరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

**చౌడపూర్ ఫిబ్రవరి9,ప్రభాతవార్త :**
మండల పరిధిలో వీరాపూర్ గ్రామానికి చెందిన బిజెపి బూత్ కార్యదర్శి లింగం యొక్క తల్లి పక్షవాతం బారిన పడింది. విషయం తెలుసుకున్న కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ గౌడ్, గురువారం కార్యకర్త నివాసానికి వెళ్లి, ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పుడర్ మండల అధ్యక్షుడు అనిల్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కుమ్మరి వెంకటేశం, సీనియర్ నాయకులు జనార్ధన్, వీరాపూర్ బూత్ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, యువ మోర్చా మండల అధ్యక్షుడు శరత్, యువ నాయకులు రాజు, వెంకటేష్, నరేష్, రాజశేఖర్, పటేల్, శ్రీను, రఘు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రారంభం

-అట్టహాసంగా ముగిసిన ఉత్సవాలు
-కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు
-మారుమ్రోగిన శివనామస్మరణ
-భారీగా తరలివచ్చిన భక్తజనం
-దాత రేగట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మితమైన ఆలయం



ఆమనగల్లులో నూతన అయ్యప్పకొండ శివాలయం వద్ద ధ్వజస్థంభ ప్రతిష్ట చేవడుతున్న భక్తులు



రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

**ఆమనగల్లు, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయం అట్టహాసంగా ప్రారంభమైంది. ఫిబ్రవరి 07 నుండి 9వరకు మూడురోజుల పాటు ఉత్సవాలను నిర్వహించి దేవాలయాన్ని ప్రారంభించారు. ఉత్సవాల చివరిరోజు గురువారం గణపతి, భవాని, రామలింగేశ్వరస్వామి, నంది, వీరభద్రస్వామి, నాగులు, ధ్వజస్థంభ, శిఖర బలిపీఠం ప్రతిష్టించారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన రేగట్టి శ్రీనివాస్ అలియాస్ సహార శ్రీనివాస్ ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రారంభోత్స ఉత్సవాలకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కాగా చివరిరోజు విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు అంగరంగా వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. ధ్వజస్థంభ దాత గజ్జె నరేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ధ్వజస్థంభ, శిఖర బలిపీఠం ప్రతిష్టాపన జరిగింది. కాగా చివరిరోజు గురుసిద్దు మణికంఠ, జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తల్లోజు వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మాలు ఉత్సవాలకు హాజరై పూజలలో పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివచర్య మహస్వామి, జె. మల్లికార్జున్, శివస్వాములు నాగిళ్ళ శ్రీను, బిట్టి సాయిలు, లింగంపల్లి అశోక్, జెజ్జాయిల అంజి, పద్మప్రశాంత్, వెంకటయ్య, గుండ్రాతి కుమార్‌గౌడ్, వెంకట్, బివిఆర్, గణేశ్, మహేశ్, దుర్గ ప్రసాద్, నరేష్, శేఖర్, గుండె యాది, కుమార్, గోవర్ధన్, జంగయ్య, దేవరాజు, శివగౌడ్, నరేష్, శ్రీహరి, సిద్దు, వెంకటేశ్, బాలస్వామి, రాజు, కండెసాయి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మరమ్మతులు చేపట్టాలి

**-అధ్వానంగా మారిన రహదారులు**

**యాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులన్ని గుంతలమయమై అధ్వాన్నంగా తయారయ్యాయి. రహదారులపై అక్కడక్కడా గుంతలు ఏర్పడి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని ప్రధాన రహదారి అయిన కుక్క నంది నుండి నందీశ్వరాలయం వరకు రోడ్డు అధ్వాన్నంగా మారింది. మండల కేంద్రంలో నందివనపర్తి వెళ్లే రోడ్డు సుమారు 50 మీటర్ల మేరకు అధ్వాన్నంగా మారింది. బస్టాండ్‌లో నిల్చుంటే దుమ్ము, ధూళితో ప్రయాణీకులు నరకయాతన అనుభవిసు_న్నారు. నల్లవెల్లి గ్రామపంచాయితీ నుండి గ్రామ శివారు వరకు గ్రామ ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారైంది. మాల్, నల్లగొండ చౌరస్తా నుండి పాతమాల వరకు రోడ్డు పరిస్థితి దుర్భరంగా ఉంది. అదే విధంగా మేడిపల్లి గ్రామంలో కూడా ప్రధాన రహదారి పరిస్థితి కూడా అలాగే ఉంది. మరమ్మతుల కోసం సర్పంచ్, కార్యదర్శిల దృష్టికి తీసుకెళ్లినా వారు ఆర్అండ్‌బి రోడ్లతో తమకు సంబంధం లేదని వివరించడం చాలా భాదాకరమని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రమాదకరంగా, ఇబ్బందికరంగా ఉన్న రోడ్లకు చిన్న చిన్న మరమ్మత్తుల గురించి ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించడం భాదాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రోడ్డు నుండి వెళ్లే ప్రయాణీకులు నరకయాతన అనుభవిస్తున్నారు. గర్భిణీలు, రోగులు, వికలాంగులు రోడ్డు గుండా ప్రయాణించాలంటే వారు పడుతున్న భాద వర్ణనాతీతం. సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.



యాచారంలో గుంతలమయమైన రహదారి దృశ్యం

# రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో పతనం ఖాయం

**- పరిగి మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి ధీమా**



పూడూరు మండలం మన్నెగూడలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి, పక్కన రఘునాథ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, సురేందర్ తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**
ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో పతనం ఖాయం డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో భాగంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి హనుమాన్ మందిరంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మన్నెగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పూడూరులో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా యూపీఏ చైర్పర్సన్, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ గతంలో తీసుకున్న నిర్ణయంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనవల్ల దోపిడీ రాజ్యంగా ఏర్పడిందని ఆరోపించారు. ప్రాణహిత, చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల ఊసేలేదని, రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటు ఉష్‌కాకిగా మిగిలిందని, పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్రూంలతో అడ్రస్సు గల్లంతు అయ్యిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన వెంటనే రైతుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా రూ.2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ రైతు బరోసా పథకం, భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15వేలు ఇస్తామని వివరించారు. రైతులు పండించిన పంటలకు మద్దత్తు ధరతో కొనుగోలు చేస్తామని, నష్టపోయిన పంటలకు భీమా పథకం, రైతు కూలీలు, కౌలు రైతులకు సైతం వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున నిర్వహించిన కాన్వాయ్ యాత్ర మన్నెగూడ, పూడూరు, రాకంచెర్ల, సోమన్‌గుర్తిల మీదుగా పరిగి మండలానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్, ఎంపిటిసిలు లక్ష్మణ్, ఆరీఫ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్, బాదాం శ్రీనివాస్‌గుప్తా, శ్రీనిపా స్‌రెడ్డి, పార్టీ నాయకులు మోయిన్, ఎండి సయ్యద్, నర్సింలు, తాజుద్దీన్, సల్లావుద్దీన్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, పరిగి నియోజకవర్గంలోని కుల్కచెర్ల, పరిగి, దోమ, గండీడ్, మహ్మదాబాద్, చౌడాపూర్ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్



పోచారం మున్సిపల్ 8 వ వార్డులో కంటి వెలుగు వైద్య శిబిర ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధి లోని 8 వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గురువారం చైర్మన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంధత్వ నివారణకుగాను ప్రభుత్వమే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులతో పాటు కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ఇంకా అవసరమైన వారికి కంటి పరీక్షలు సైతం చేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బైరు హీమ అధ్యక్షతన జరిగిన కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమి షనర్ అర్ర సురేశ్, మాజీ ఎంపీటీసీ చెర్కు బద్రీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బైర అయిలయ్య కురుమ, బద్దం జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చి రెడ్డి, చక్రపాణి, ఎ. బాల్‌రెడ్డి, దుర్గయ్య, సంజీవ, పద్మనాభం, వాణి, మాధవి, అరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం : శేఖర్‌రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**
ఆపదలో ఉన్న వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన గుంటోజు కుమారస్వామి మృతి చెందగా ఆయన భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. గ్రామంలో ఉన్న నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ట్రస్టు ఆధ్వ ర్యంలో నిరంతర సేవలందిస్తామన్నారు. కుమారస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి వారికి మనోధైర్యం కల్పించారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి : ఎంపిపి



కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎంపీపీ

**దౌల్తాబాద్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**
కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పటేల్ విజయ్ కూమార్ అన్నారు. గురువారంరోజు దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ రమాదేవిలతో కలసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్థులు గ్రామంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ కిషన్, కంటివెలుగు క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా.తుల్జారాం, హెల్త్ సూపర్‌ఫైజర్ వజ్రమల, పిఎన్ఎంఓ రమేష్, డీఈఓ కృష్ణ, ఎఎన్ఎంలు నర్సమ్మ, మంజుల, ఆశావర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్ పద్మమ్మ, మహిలా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, వార్డుమెంబర్‌లు, గ్రామపెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు

**దౌల్తాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
దౌల్తాబాద్ మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన శివస్వాములు గురువారం శ్రీశైలానికి బయలుదేరి వెళ్ళారు. గ్రామంలో ఉ న్న శివాలయంలో ఆలయ పూజారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడిలతో శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సం దర్భంగా శివస్వాములు మాట్లాడుతూ...శివరాత్రి పర్వదిన్నాన్ని పురస్కరించుకొని శ్రీశైలంలో వెలసిన మల్లీకార్జునస్వామిని దర్శించుకో బోతున్నట్లు వారు తెలిపారు.



ఇరుముడిలతో శ్రీశైలానికి కాలినడకన బయలుదేరిన శివస్వాములు

## ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు పారద్శకంగా చేపట్టాలి

**-తపాస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య**



తపాస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా గౌరవ అద్యక్షులు వెంకటయ్య తదితరులు

**కొడంగల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**
ప్రభుత్వం చేపడుతున్న ఉపాద్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్ర క్రియను పాదర్శకంగా చేపట్టాలని తెలంగాణా ప్రాంత ఉపాద్యాయ సంఘం(తపాస్) జిల్లా గౌరవ అద్యక్షులు వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో తపాస్ ఆద్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఉపాదా ్యయుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఉపాద్యాయ బదిలీలు, ప్రమోషన్‌లలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకంగా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్లస్టర్ ప్రధానో పాద్యాయురాలు ప్రసన్న, తపాస్ కొడంగల్ మండల శాఖ అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్, గౌరవ అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు బల్లయ్య, జిల్లా కార వ్యవర్గ సభ్యులు పృధ్వీసింగ్, బాలరాజు, కోషాధికారి కృష్ణయ్య, మొగులప్ప, డివిజన్ ఇంచార్జ్ సిద్దు మల్లేష్ పాల్గొన్నారు.

## పెద్దమంగళారం గ్రామంలో శివస్వాముల మహాపడిపూజ



**మొయినాబాద్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :**
శివనామ స్మరణంతో మారుమోగిన పెద్దమంగళారం గ్రామం, మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలో ఎల్గని లక్ష్మియాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివసాముల జ్యోతిర్లింగాల మహపడిపూజ కార్యాక్రమం భక్తులందరిని శివనామ స్మరణంతో ముక్తులను చేసింది, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గురువారం పెద్దమంగళారం శివనామ స్మరణంతో మారుమోగింది. శివమాల వేసుకున్న భక్తులు ముక్తకఠంతో శివనామ జపముతో, భక్తి, శ్రద్దలతో పెద్ద ఎత్తున పూజా కార్యాక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బక్కని నర్సింహులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుని ఆజ్ఞలేనిది చీమైనకుట్టదని శివును భక్తి శ్రద్దలతో కోలిస్తే, కోరికలు తీరుతాయని, భక్తులకు కావాల్సిన కోరికలను తీర్చేది శివుడే అని అన్నారు, భక్తి శ్రద్దలతో మంచి నడవడిక అలవర్చుకుంటారిని అన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ నాయకులు గూడెం సుబాష్ యాదవ్, కోమ్మిడి వెంకట్ రెడ్డి, ఆకూల పద్మారావు, కోడిచెర్ల భిక్షపతి యాదవ్, బీసిసెల్ నాయకులు పోలంపల్లి అశోక్, కత్తి తమేదం, మాణిక్యం, రాఘవులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ, మేడ రామేశ్వర్‌రావు, శేఖర్ రెడ్డి, కోడంగల్ నియోజకవర్గం నాయకులు బాల కిషోర్ యాదవ్, మహే శ్వరం నియోజకవర్గ ముఖ్య నాయకులు జగదీష్‌రెడ్డి, దివాకర్, జూబ్లిహిల్స్ నియోజకవర్గ దుర్గారావు, చేవెళ్ల పార్లమెంట్ ముఖ్య నాయకులు అంజనేయు లు, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, రాజుగౌడ్, శరీఫ్, సుదాకర్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యాకర్తలు, పెద్దమంగళారం గ్రామ భక్తులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయంతం



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**కొడంగల్, ఫిబ్రవరి 9ప్రభాతవార్త :**
కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. గురువారం స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శిబిరానికి తరలివచ్చిన వారికి కంటి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలు ఉన్న 35 మందిని గుర్తించి ఉచిత ఐఒఎల్ శస్త్ర చికిత్సల నిమిత్తం వారిని మహబుబ్‌నగర్‌లోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించినట్లు లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసప్పయాదవ్, శివరాజ్‌పాటిల్, మురారి వశిష్ట, కేవీ. రాజేందర్, మునీర్‌లు తెలిపారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన వారికి లయన్స్‌క్లబ్ అద్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు లయన్స్‌క్లబ్ అద్వర్యంలో పేదలకు ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కంటి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ యాత్రకు ప్రజల అపూర్వ స్పందన

**-తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే పీఠం**

**కొత్తూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
అమ్మ నేను నీ బిడ్డని.... తల్లి....అక్కా, చెల్లి అంటూ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాత్ సే హాత్ జోడో యాత్రలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కొత్తూర్ మండలంలోని మల్లాపూర్‌తాండ, మల్లాపూర్ తాండ, మక్తగూడ, గూడూరు, రెడ్డిపాలెం, కుమ్మరిగూడ, అక్విన్ గూడ, తీగాపూర్, ఫాతిమాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, తిమ్మాపూర్ చౌరస్తా వరకు యాత్ర కొనసాగించారు. పంటచేలు, చెకల్లో కలియ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ గురించి మహిళా రైతులకు వీర్లపల్లి శంకర్ ఓపికగా వివరిస్తున్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ చేయబోయే అభివృద్ధి గురించి వివరిస్తున్నారు. అమ్మలు, అక్కలు, చెల్లెళ్ల తలచుకుంటే కాంగ్రెస్ రాజ్యం మళ్లి వస్తుందంటూ సూచిస్తున్నారు. మహిళా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇచ్చే ప్రయోజనాల గురించి వీర్లపల్లి శంకర్ వివరించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ పాలన ఎలా ఉంటుందో రేవంత్‌రెడ్డి పాలనలో కూడా అదేవిధంగా పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పాదయాత్రలో స్వాగతం పలుకుతున్న మహిళమణులు